# ఎరువుల దిగుమతి తగ్గించడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?



- పొటాష్, అమ్మోనియం నైట్రేట్ స్వదేశీ నిల్వల వృద్ధి పెంపునకు ఎలాంటి ప్రోత్సాహకాలిస్తున్నారు
- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 2 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6



# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు,భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు.ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి అధికారి తన హక్కులు,బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని

మిగతా 2 లో...

# జైపూర్ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు జైపూర్ ఎయిర్పోర్టులో ఘనస్వాగతం పలికిన రాజస్థాన్ కాంగ్రెస్ శ్రేణులు, రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు,ఫిక్కీ, లఘు ఉద్యోగ భారత్ నాయకులు

- ఫిక్కీ ఆధ్వర్యం లో ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ స్థాపన

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జైపూర్ పర్యటనకు వెళ్లారు. జైపూర్ లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన మంత్రి తుమ్మలకు జైపూర్ ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది.రాజస్థాన్ వ్యవసాయ శాఖ అధికారులు, ఫీక్కీ, లఘు ఉద్యోగ భారత్, రాజస్థాన్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు

మిగతా 2 లో...

### నకిలీ బిల్లులు సృష్టించిన
# మార్వెల్ హాస్పిటల్ మూసివేత

- 168 మంది పేషంట్లకు చికిత్స అందించినట్లుగా నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పిటల్
- హాస్పిటల్ కి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తనిఖీలో బయటపడిన నకిలీ బిల్లులు
- వెంటనే మార్వెల్ హాస్పటల్ ని మూసివేసిన జిల్లా అధికారులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖమ్మం నగరంలోని వైరా రోడ్ లో ఉన్న మార్వెల్ హాస్పిటల్ ' లో శుక్రవారం అకస్మాత్తుగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి తనిఖీలు నిర్వహించిన బయటపడిన నకిలీ బిల్లులు,హాస్పిటల్ యాజమాన్యం

మిగతా 2 లో...

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ

## మేయర్ పూనుకోలు నీరజ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, రేషన్ కార్డులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.శుక్రవారం నాడు 17వ డివిజన్

మిగతా 2 లో...

# జైపూర్ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



(మొదటి పేజీ తరువాయి...) ఘన స్వాగతం పలికారు. యువజన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ పూణియా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్య లో నాయకులు,కార్యకర్తలు తుమ్మ లకు ఘన స్వాగతం పలికారు.రాజస్థానీయులు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తుమ్మల తో ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి తుమ్మలను ప్రశంశల తో ముంచెత్తారు. పూణేలో ప్రవేట్ కార్యక్రమానికి హాజరైన తుమ్మలకు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ ఆహ్వానం పలికారు. ఇష్వీందర్ సింగ్ ఆహ్వానం మేరకు జైపూర్ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరావు సందర్శించారు. మార్బుల్ గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి అక్కడ యువతకి ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తుమ్మల పరిశీలించారు. ఖమ్మం జిల్లాలో కూడా గ్రానైట్ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తాము ప్రత్యేక కృషి చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫిక్కీ చైర్మన్ ఇష్వీందర్ సింగ్ తో పాటు నిర్వాహకులకు తెలిపారు. ఖమ్మం జిల్లాలో కూడా ఫిక్కీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించాలని, గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించాలని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందిస్తే త్వరలోనే ఖమ్మంలో గ్రానైట్ మార్బుల్ ఇండస్ట్రీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభిస్తామని స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించి యువతకు అండగా నిలబడతామని ఇశ్వీందర్ సింగ్ మంత్రి తుమ్మలకు హామీ ఇచ్చారు.ఫిక్కీ ఆధ్వర్యంలో ఖమ్మం లో పర్యటించి అవసరమైన సహాయ సహకారాలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా అందజేస్తానని తుమ్మల ఫిక్కీ చైర్మన్ కు తెలిపారు. జైపూర్ పర్యటనలో మంత్రి తుమ్మల తో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎరువుల దిగుమతి తగ్గించడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఎరువుల దిగుమతిని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా శుక్రవారం ఈ అంశం ప్రస్తావిస్తూ.. పొటాషియం,అమ్మోనియం స్వదేశీ నిల్వల వృద్ధికి ప్రోత్సాహకాల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఎరువులు రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. గనులు మరియు ఖనిజాల అభివృద్ధి,నియంత్రణ ఎంఎండీఆర్ చట్టం ఆధారంగా ఈ ఏడాది 24వ తేదీ నాటికి గనుల మంత్రిత్వ శాఖ గ్లాకోనైట్ పొటాషియం ఖనిజం యొక్క ఏడు బ్లాకులను వేలం వేసిందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.మొలాసిస్ లో 14.5 శాతం పొటాష్ ఉంటుందని,చక్కెర పరిశ్రమ నుంచి తీసుకున్న మొలాసిస్ ద్వారా 60 శాతం పొటాష్ సాగు భూమికి లభిస్తుందని, ఏడాది నుంచి దీనిపై టన్నుకు రూ.345 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.2024 25 బడ్జెట్లో అమ్మోనియం నైట్రేట్ పై బేసిక్ కస్టమ్ డ్యూటీ ( బిసిడి) 7.5% నుంచి 10 శాతానికి పెరిగిందని చెప్పారు. వాణిజ్య శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్( డిజిటిఆర్) దేశీయ పరిశ్రమకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల ప్రోత్సాహకానికి మార్కెట్ డెవలప్మెంట్ అసిస్టెన్స్ ( ఎండీఏ) రూ.1500/ ఎం టి ని ఆమోదించిందని, నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర విభాగాల ఆధ్వర్యంలో స్వదేశీ ఎరువుల నిల్వల పెంపకానికి రూ. 1,451 కోట్లు వెచ్చించామని, ఇందులో పరిశోధన కోసం రూ.360 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.పర్యావరణ అనుకూల కొత్త పురుగుల మందుల తయారీకి,అత్యంత ప్రమాదకరమైన మందుల వాడకాన్ని ఆపేయడానికి యూనిడో ఫార్మ్ ప్రాజెక్టు చేపట్టినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.వేప ట్రైకోడెర్మా,ఇతర బ్యాక్టీరియా జాతి తో తెగుళ్ల నివారణ ఎరువుల తయారీకి ప్రణాళిక రూపొందించామని వివరించారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...) చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరిపోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు.మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ... ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళెందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు.ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు.అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ,జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...) శ్రీనివాస్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర నుండి ప్రారంభమైంది. 32, 33,35,47,48వ డివిజన్లో పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక కృషితో ఖమ్మం నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూడవ పట్టణ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్,ఓ బి సి సెల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎఎంసీ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు ఎస్.కె ముక్తర్, సుడ మాజీ డైరెక్టర్ కోసూరి రమేష్‌గౌడ్.కన్నం ప్రసన్న కృష్ణ, ధనాల వెంకటరమణ, జహీర్, ముత్యం కొండల్, షామినేని శేషు, మండలసుబ్బయ్య భుజంగరావు, వెంకన్న యేసుబోయిన శ్రీశైలం, గంగాధర్, డీలర్ సంతోష్ మాజీ కార్పొరేటర్ రుణావత రమాదేవి దేవత దివ్య సూర ఆంజనేయులు, తోళ్ల రాకేష్ చంద్ర తోళ్ల కుటుంబరావు కూచిపూడి ముద్దుకృష్ణ మేకల సూర్యం ఎక్కల సుధాకర్ డీలర్ శ్రీను తేజవతి శీను సుధాకర్ బాలిని శీను వెన్నుపండు బొమ్మ శ్రీనివాస్, ఎస్ వి టైలర్ వెంకన్న జొన్నలగడ్డ అరుణ,బాలిన్ రమేష్ చలపతి శివరెడ్డి సాదే శంకర సాయి దివ్య పిడుగు మల్లిఖార్జున్,పిడుగు ఉపేందర్,రాంప్రసాద్ ఎస్.కె వీరభద్రమ్ పిట్ట రెడ్డి గజ్జి శ్రీను సురేష్ నాగేశ్వరావు, 36 డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు 46వ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె రజ్జి,యూసుఫ్ ఎస్కే జాకీర్ బద్రి ,షుకూర్ ,గోపాల్, కోటి, బాజీ, నసరుద్దీన్, సూరి, జాకీర్, జానీ, మండవ జానీ, రేగు ఉపేంద్ర, బొమ్మల రవి, ప్రసాద్,రేగు లింగస్వామి అల్లే సాయికిరణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తవిడబోయిన అరుణ. యకలక్ష్మి .శ్రీనివాస్‌నాయక్. వారశివ. తరుణ్ సారంగ పాణి. జహీర్. మేచిని రామక్రిష్ణ. ఉపేందర్ హరీష్ మల్సూరు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇల్లుల పట్టాలు మరియు చెక్కులు, రేషన్ కార్డులు లబ్ధిదారుల ఇంటికే వెళ్లి అందజేసిన మేయర్ నీరజకు యర్రం బాలగంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారని తిలక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పిటల్ మూసివేత

(మొదటి పేజీ తరువాయి...) ముఖ్యమంత్రి సహాయ నిధికి వైద్య ఖర్చుల నిమిత్తం సుమారుగా 168 మంది పేషంట్లకు చికిత్స అందించినట్లుగా నకిలీ బిల్లులను సృష్టించినందుకు జిల్లా అధికారులు మార్వెల్ హాస్పటల్ ని మూసివేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి ఆధ్వర్యంలో డా. చందు నాయక్,సిబ్బంది మార్వేల్ హాస్పటల్ లో పూర్తిస్తాయి తనిఖీలు నిర్వహించి తప్పుడు నకిలీ వైద్య బిల్లులు సమర్పించినట్లుగా తేలడంతో వెంటనే హాస్పిటల్ ని మూసివేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి మాట్లాడుతూ నకిలీ బిల్లులు సృష్టించిన మార్వేల్ హాస్పిటల్ పై పోలిస్ స్టేషన్ లో మార్వేల్ హాస్పిటల్ డాక్టర్ పై కేసును నమోదు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.కళావతి బాయి తెలిపారు.అనంతరం హాస్పటల్ లో వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# పాలేరు అంటేనే కాంగ్రెస్..

- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరుదయాకర్ రెడ్డి
- వివిధ పార్టీల నుంచి గొల్లగూడెం కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఏదులాపురం పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటినుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్ కే స్థానం ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ అని ఆయన పేర్కొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన తిప్పట్ల శ్రీను,సారిక నాగరాజు, తాళ్ళ భద్రం,బట్టు సత్య నారాయణ,బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి,తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు.ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్,గంగుల గోపి,పల్లెబోయిన వీరబాబు,బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు త్వరలో మొదటి విడత నిధులు జమ



**బోనకల్,ఆగస్ట్01,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ఆళ్లపాడు,గోవిందాపురం(ఏ)రాయన్నపేట,మోటమర్రి గ్రామాల్లో బేస్ మట్టం పునాదులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మొదటి విడత మట్టం నిర్మాణం ఇళ్లను మండల హౌసింగ్ ఏఈ ఎండి అక్బర్, వర్క్ ఇన్స్పెక్టర్ సందర్శించి కొలతలు స్వీకరించారు,మొదటి దఫ బిల్లు ఒక వారంలో లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు,తర్వాత నుంచి చేయాల్సిన పనులను మొదలు పెట్టుకోవచ్చని అధికారులు తెలియజేశారు,అదేవిధంగా ఇంకా లబ్ధిదారులు త్వరగా పునాదులు,బేస్ మట్టం పనులు త్వరగా పూర్తిచేసి అధికారులకు సమాచారం అందించాలన్నారు, కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు,భాగం నాగేశ్వరరావు భాగం పాపారావు,గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే తో పర్యాటక అభివృద్ధి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు,తదితరులు ఉన్నారు.

## మానవత్వం కోసం, శాంతి కోసం కలిసినడుద్దాం



**సత్తుపల్లి ఆగస్టు1(ప్రజా జ్యోతి):** పాలస్తీనా సంఘీభావ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్,యుద్ధాలు దేశాల మధ్య కావచ్చు పసిపాప లేని చేశారు? ఆసుపత్రులపై బాంబులు, పాఠశాలలపై దాడులు అన్ని యుద్ధ నేరాలు, వీటిని వీటిని అడ్డుకోవాల్సింది మన నిరసన స్వరాలేనని పాలస్తీనా సంఘీభావ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గాజా ప్రజలకు మానవీయ సంఘీభావం ప్రకటిద్దాం. శాంతి కోసం, మానవత్వం కోసం, గొంతు విప్పుదాం. ఇజ్రాయిల్ ఆక్రమ ఆక్రమణకు వ్యతిరేకంగా మనస్వరం వినిపిద్దాం. పలు డిమాండ్లతో ప్లే కార్డుల ద్వారా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారు రమేష్ మాట్లాడుతూ పాలస్యనా ఇజ్రాయిల్ దర్యనలకు కారణాలు ఏవైనా కావచ్చు రెండు పక్షాలకు తమవైన రాజకీయ కారణాలు ఏవైనా ఉండవచ్చు, చిన్నారులం నేరం చేశారు అన్నది ప్రశ్న. మహిళలు ఏం చేశారన్నది సందేహం, గాజా ట్రిప్ పై ఇజ్రాయిల్ దాడులు నిలువెత్తు మానవ హక్కుల ఉల్లంఘన, అక్షరాల అన్యాయం అన్నారు. ఈ యుద్ధం వలన గాజాలో నీరు, విద్యుత్తు, ఆహారం, ఔషధాల కొరత తీవ్రమైందన్నారు. ఆస్పత్రులు పాఠశాలలో ధ్వంసం అయ్యాయి అన్నారు. ఇప్పటివరకు 56,000 మంది చనిపోయారు. పసిపిల్లలు ఇప్పటివరకు 18,500 మంది పై హత్యలు జరిగాయని అనధికార లెక్కలో చెబుతున్నాయి. 2005లో ఇజ్రాయిల్ గాజులకు పేరుకు స్వేచ్ఛ ఇచ్చినట్టే ఇచ్చి భూమి, సముద్రం, గగన తలంపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించింది అన్నారు. అదే విశ్వవ్యాప్త బ్లాక్ డే పైగా గాజాలు ప్రజలే ఎంచుకున్న పాలకపక్షం హమాస్ కు ఇజ్రాయిల్ తీవ్రవాద సంస్థని ముద్ర వేసింది. ఈ ముద్రను కామాస్కు ఇతర అనేక అగ్రరాజ్యాలు కూడా వేశాయి, ఈ నేపథ్యంలో హామాస్ 2023లో ఇజ్రాయిల్ పై దాడి చేసింది. దానికి ప్రతికారంగా దానికి ప్రతికారంగా ఇజ్రాయిల్ గాజుపై బాంబులు కురిపించిందన్నారు. ఈ ఉద్రిక్తతలు, రాకెట్ దాడులు, మరింత సంక్షోభావన సృష్టించాయన్నారు. ఈ సమస్య రాజకీయ పరిష్కారానికి అంతర్జాతీయ వేదికలు ఉన్నాయన్నారు. యుద్ధాన్ని ఆపగల మేధావులు బాధ్యులు ఉన్నారు. ఇజ్రాయిల్ అమాననీయమైన చర్యను ఖండిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలపడం కేవలం ఒక మానవీయ చర్య అన్నారు. అది మన కనీస బాధ్యత మనం కోరేది గాజులపై బ్లాక్ డే ఎత్తివేత పౌరులపై దాడుల నిలిపివేత, అంతర్జాతీయ సమాజం నుండి న్యాయం కోసం పిలుపు శాంతి యుత పరిష్కారం కొరకు ఈనెల 7వ తేదీన ఖమ్మంలో త్రివిలియన్ గ్రౌండ్ లో జరిగే సంఘీభావ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి డివిజన కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పార్టీ మండల నాయకులు బాల బుచ్చయ్య, వేపుల పాటి కుమారస్వామి,, అయినంపూడి సనందన్ రావు, ఎల గం కృష్ణ, బండి వేలాద్రి, కొత్తపల్లి రఘు, వనపర్తి మోహన్రావు, జయరాజు, అప్పారావు, చిన్నారి, గార్లపాటి విజయమ్మ, సింగ పోగు రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- గృహ మరియు వ్యవసాయ మోటర్లు

**కల్లూరు ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):**కల్లూరు మండలంలో చంద్రుపట్ల మరియు రఘునాథగూడెం గ్రామ విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి. శనివారం నాడు చంద్రుపట్ల గ్రామం వద్ద ఖమ్మం నుండి దేవరపల్లి వెళ్ళే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి వంతెనను దాటుతున్న టవర్ లైన్ల మార్పిడి పని జరుగుతున్న సందర్భంగా అట్టి టవర్ లైన్ల పనులకు అడ్డుగా యున్న 11 కెవి లైన్ల (11 కెవి చంద్రుపట్ల ఫీడర్) కు ఉదయం గం.07.00ని. నుండి రాత్రి గం.07.00ని.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. ఈ సందర్భంగా రఘునాథగూడెం గ్రామమునకు గృహ మరియు వ్యవసాయ విద్యుత్ పూర్తిగాను, చంద్రుపట్ల గ్రామమునకు వ్యవసాయ విద్యుత్ మాత్రము సరఫరా నిలిపివేయబడును. వ్యవసాయ విద్యుత్ 3ఫేజు సప్లై రాత్రి గం.09.00 ని. నుండి ఇవ్వబడును. కావునా అన్ని కాటగిరీ ల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని కల్లూరు విద్యుత్ శాఖ ఏ ఇ.

## పులిగుండాల ఎకో టూరిజంలో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్.
- తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సరి యం నాగేశ్వరరావు



**పెనుబల్లి, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని పర్యాటక ప్రాంతమైన పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టులో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సరి యం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ పెనుబల్లి మండల పరిధిలో దట్టమైన గుట్టల నడుమ నీటితో సుందరంగా కనిపించే పులిగుండాల ప్రాంతం ఎకో టూరిజం పేరుతో అభివృద్ధి పరచడం సంతోషకరమని ఇదే క్రమంలో పులిగుండాల నుండి పల్లేల బావి గుట్ట వరకు ఏకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా అనేక పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారని, దీంట్లో సరిహద్దు గ్రామాలు పూర్తిగా గిరిజన గ్రామాలు ఉన్నాయని ఇప్పటికే ఉన్న అటవీ హక్కుల చట్టం, గిరిజన చట్టాలు అనుసరించి స్థానిక గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగుండాల వద్ద కాటేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని వాటి నిర్వహణ, క్యాంటీన్లు నిర్వహించుకోవడానికి చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, వాహనాలకు డ్రైవర్లుగా, ఇంకా ఇతర పనులకు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. స్థానికంగా అనేక సంవత్సరాలుగా అడవిపై ఆధారపడి వన సంరక్షణ సమితి పేరుతో వి ఎస్ ఎస్ కమిటీలు ఏర్పాటు చేశారని, వాటి ఆధ్వర్యంలో జామాయిల్ ప్లాంటేషన్లు వేశారని అవి కటింగ్ కు వచ్చి అనేక సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పర్మిషన్లు ఇవ్వడం లేదని తక్షణం విఎస్ఎస్ ప్లాంటేషన్ల కటింగ్ కు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనిపై త్వరలో ఉన్నతాధికారులను గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరిస్తామని ఆయన తెలిపారు.

## తిరుపతమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ



**కల్లూరు ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** మండలం పరిధిలోని పోచారం పోచారం గ్రామానికి చెందిన కంచి పోగు తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమె జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు పోచారం గ్రామంలో ఎం పీ పీ ఎస్ స్కూల్లో చదువుతున్న చిన్నారులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను శుక్రవారం పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అమ్మగారి జ్ఞాపకార్థం చిన్నారులకు నెట్లు వితరణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, రాఘవరావు,తిరుపతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి జెవిఆర్ఓసిలో బాయి.. బాట పట్టిన రజాక్



**సత్తుపల్లి ఆగస్టు1(ప్రజా జ్యోతి):** కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. జేవియర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాట నిర్వహించి జేవియర్ ఓపెన్ కాస్ట్ ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకొని,వాటి గురుంచి ప్రాజెక్టు మేనేజర్ బి రాజేశ్వరరావును కలిసి సమస్యల గురించి చర్చించినారు.తక్కువగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్ ల మ్యాన్ పవర్ గురించి మేనేజర్తో చర్చించినారు. హెమ్ స్పేర్ పార్ట్స్ తెప్పించి రిపేర్ చేయించాలని అలానే కొత్త హెమ్ మిషనరీ వచ్చేలా చూడాలని కోరినారు.ఉద్యోగస్తులు అందరికీ 75% ప్లేడే ఇవ్వాలని కోరినారు .స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీ లో ఇంకా మెరుగుపరచవలసిన మౌలిక సదుపాయాల గురించి మరియు వివిధ సమస్యల గురించి చర్చించినారు . మైనింగ్ స్టాప్ సమస్యల గురించి చర్చించినారు.కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరినారు.వర్షాకాలంలో ఉత్పత్తి ఏ విధంగా తీస్తున్నారు,అనే దాని గురించి కూడాచర్చించినారు తదనంతరం క్యాంటీన్లో ఉద్యోగులతో మమేకమై భోజనం చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సెంట్రల్ కమిటీ మెంబర్ సమ్మయ్య సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మల్లారు కొమరయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి,సురేష్ చంద్ర శేఖర్,దావూద్ రఫీ మెయిన్ కలవల శ్రీనివాస్,కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ మురళి కిషన్ రావు శ్రీనివాస్ రమేష్ విజయ్ గోపి మున్వర్ ఖాన్ లింగమూర్తి నాగేశ్వర రావు ఇతర ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## కుటుంబరావుకు సతీమణి భౌతి కకాయాన్ని సందర్శించిన బీపీ నాయక్



**బోనకల్,ఆగస్టు01,(ప్రజాజ్యోతి):**మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు, చిరునోముల గ్రామానికి చెందిన కుటుంబరావుకు సతీ వియోగం కలి గింది, ఆమె మరణ వార్త విన్న రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ శుక్రవారం స్వరూప రాణి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబరావుని పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ధైర్యంగా ఉండాలన్నారు,ఆయనతో పాటు చిరునోములు మాజీ సర్పంచ్ మూలకారపు రవి, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి, చవల రాజేష్ ఉన్నారు.

## పాఠశాల సమస్యలపై
# గిరిజన సంఘం అందోళన

- రక్షణ గోడ లేక అసాంఘిక పనులు



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీదైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల శిధిలావస్థలో ఉన్నద ని వాటిని పునర్మీనం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్ కుమార్, డీవైఎఫ్ ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాచం కృష్ణమూర్తి



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరజీవి కాచం కృ ష్ణమూర్తి 19వ వర్ధంతి శుక్రవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని భాగం రామ నరసయ్య భవన్ లో ఘనంగా నిర్వహించారు. కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లుఆర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షపాతిగా జమీందారు, జాగిర్దారు, భూస్వామాపెత్తందారులకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి ఎదురొడ్డి పోరాడారన్నారు. కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల అమలుకై శ్రామిక ప్రజలను కూడగట్టి ప్రజా పోరాటాలు నిర్వహించి కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షులు వజ్జా రామారావు, సిఐటియు కన్వీనర్ కే.నరేంద్ర, నాయకులు నాగేశ్వరరావు, కేలోతత్ రవి, శనగ రాంబాబు, వీరయ్య శివ వెంకటేశ్వర్లు శ్రీను పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎస్సై వెంకటకృష్ణ



**తల్లాడ, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి న్యూస్):** ఆగస్టు 5 నుంచి కల్లూరు గవర్నమెంట్ కళాశాల ప్రాంగణం లో జరగబోయే అండర్ 16 స్కూల్ లెవెల్ రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ పోటీల పోస్టార్ను ఆవిష్కరించిన తల్లాడ ఎస్ఐ ఎన్.వెంకటకృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఎస్ఐ బి. వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ కె.చెన్నారావు, జే ఏ ఓ డి. వెంకట్ , కానిస్టేబుల్ జి.మురళి కృష్ణ . టోర్నమెంట్ ఆర్గనైజషర్ కె. నాగేశ్వరావు, ఇమ్రాన్, శ్రీనివాస్ మరియు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు.టీమ్ ఎంట్రీ కి చివరి తేదీ 02-08-205.ఒకే పాఠశాలకి చెందిన విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి. వైట్ డ్రెస్ లేక స్కూల్ యూనిఫామ్ తో ఆడవచ్చు, ఎవరి కిట్ వారే తెచ్చుకోవాలి, ఆధార్ కార్డ్ మరియు బోనోఫైడ్ సర్టిఫికెట్స్ తప్పనిసరి.ఎటువంటి ఎంట్రీ ఫీ లేదు. కె నాగేశ్వర రావు 9000696047 సంప్రదించాలని కోరారు.

# చిమ్మపూడి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్స్ సమస్యలను పరిష్కరించాలని

- సిపిఎం,సిపిఐ,డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ప్రదర్శన,ధర్నా తాసిల్దార్ కి విన్నతి పత్రం
- ఏడేళ్ల నుండి పంపిణీ చేయక శిధిలావస్థకు చేరిన డబుల్ బెడ్ రూమ్స్.
- చిమ్మపూడి డబుల్ బెడ్ రూమ్స్ పెండింగ్ నిధులను విడుదల చేయాలి.జిల్లా కలెక్టర్ స్పందించాలి



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** చిమ్మపూడి డబుల్ బెడ్ రూమ్స్ కి పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయాలనీజిల్లా కలెక్టర్ స్పందించాలని విద్యుత్, మ ంచినీరు, డ్రైనేజీ, రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలనీ పునరుద్ధరణకు ఒక్కోదానికి లక్ష రూపాయలు కేటాయించి,వెంటనే పంపిణీ చేయాలనీ ప్రభుత్వాన్ని సిపిఎం, సీపీఐ,డి.వై.ఎఫ్.ఐ నేతలు ఎస్.నవీన్ రెడ్డి, పగడాల.మల్లేష్,చింతల. రమేష్, శాఖమూరి.శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు.ఏడేళ్ల నుండి పంపిణీ చేయక శిధిలావస్థకు చేరిన చిమ్మపూడి గ్రామంలో 55 డబుల్ బెడ్ రూమ్స్ సమస్యలను పరిష్కరించాలనీ, పెండింగ్ బిల్లులను ఇవ్వాలని,పునరుద్ధరణకు ఒక్కోదానికి లక్ష రూపాయలు కేటాయించి,మౌలిక సదుపాయాలను కల్పించి వెంటనే పంపిణీ చేయాలనీ సిపిఎం,సిపిఐ,డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో స్థానిక చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 55 డబుల్ బెడ్ రూమ్స్ ముందు ప్రదర్శన,ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం మండల తహసీల్దార్ ఎస్.శ్వేత గారికి విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమం వారు పాల్గొని మాట్లాడుతూ 2018 సంవత్సరంలో చిమ్మపూడి గ్రామంలో 55 డబుల్ బెడ్ రూమ్స్ నిర్మాణాన్ని చేపట్టి నేటికి ఏడేళ్లు గడుస్తున్న పనులు నత్తనడకన నడుస్తూ శిధిలావస్థకు చేరాయని,అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయని వర్షం వస్తే కురుస్తునాయని కూలిపోవే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అవినీతి మయంగా నాణ్యత లేకుండా నిధులు కేటాయించకుండా అసంపూర్తిగా నిర్మించారని వాటిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విస్మరించిందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పతోన్నిమిది నెలలు అవుతున్న కనీసం మౌలిక సదుపాయాలను కల్పించలేదని,ఫలితంగా గ్రామంలో అనేకమంది పేద ప్రజలు ఉండటానికి ఇళ్ళు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు.అసంపూర్తిగా కనీసం విద్యుత్,మంచినీరు,డ్రైనేజీ,రోడ్లు కల్పించకుండా ఉండటం సరైంది కాదని, అధికారులు, కాంట్రాక్టర్ కూడా పట్టించుకోకుండా వదిలేశారని వారు ఆరోపించారు.చిమ్మపూడి డబుల్ బెడ్ రూమ్స్ కి పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయాలనీజిల్లా కలెక్టర్ స్పందించాలని విద్యుత్, మంచినీరు, డ్రైనేజీ,రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలనీ పునరుద్ధరణకు మంత్రి తుమ్మల గారు,గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి, ఒక్కో డబుల్ బెడ్ రూమ్ కి లక్ష రూపాయలు కేటాయించి,వెంటనే పంపిణీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్,మంత్రులు స్పందించి నెలరోజుల్లో మౌలిక సదుపాయాలను కల్పించి పంపిణీ చేయకపోతే సెప్టెంబర్ లో పేదలతో ఎర్రజెండాలతో డబుల్ బెడ్ రూమ్స్ లో గృహ ప్రవేశం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జూలా.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు.వెంక ట రెడ్డి, ఉ ప్పేల . క ృష్ణారెడ్డి, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల.సత్యనారాయణ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి రెమల్లె.జైపాల్,సిపిఐ, సిపిఎం, డి.వై.ఎఫ్.ఐ నాయకులు,కార్యకర్తలు అల్లు పెద్దా రెడ్డి,పావురాల. రాముడు, ఉల్లెబోయిన.విష్ణుమూర్తి, రాచ్చర్ల. లక్ష్మీనారాయణ, కాళంగి.చిన్న పిచ్చయ్య,చింతల. లింగ య్య,రెమల్లె. కోటయ్యా,గాడిచర్ల.గోపి,గిరి,కణతాల.రమేష్,ఓబుల.సుజాత పాల్గొన్నారు.

# భూ వివాదంపై పత్తి పంట ధ్వంసం

- నిందితుడికి దేహశుద్ధిచేసిన గ్రామస్తులు



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలపరిధిలోని గోవిం ద్ తండాలో భూమి వివాదమై పత్తిపంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గోవింద్ తండా కు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ లు వరసకు సోదరులు 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాలలో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్ కు అమ్మినాడు. దానికి సంబంధించి సాదాబైనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డ్యాకుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరటంతో భద్రు తాను గతంలో 2 ఎకరాలు కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్ ను ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్ తో తాను కొనుగోలు చేసిన ఎకరంతో పాటు భద్రు కు చెందిన ఎకరం భూమి ని కూడా తన పేరుపై పట్టాచేయించుకొని రైతు బంధు పొందుతున్నాడు. గ్రామంలో ఎవరితోను సఖ్యతగా ఉండని భద్రు ఆ ఊరి నుండి పక్కగ్రామం చీమలవారిగూడెంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో బర్మావత్ భద్రు సాగుచేస్తున్న భూమి పై హక్కు తనకే ఉందని ఎవరులేని సమయంలో గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్ తో ధ్వంసం చేసి పరారైనాడు. బాధితుడు బర్మావత్ భద్రు పిర్యాదు మేరకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపిలు ధ్వంసం చేసిన పంటను పరిశీలించారు. నిందితుడైన రాందాస్ తేనపై గ్రామస్తులు దాడి చేస్తారనే భయంతో పోలీసు స్టేషన్ లో తలదాచుకున్నాడు. దీనిపై అగ్రహం చెందిన గ్రామస్తులు పోలీసు చేరుకోని భద్రును బయటకు రప్పించి దాడికి ప్రయత్నంచగా సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై గోపీలు వా రిని అడ్డుకోని గ్రామస్తులను హెచ్చరించి, చట్ట ప్రకారం పరిశీలించి న్యాయం చేస్తామని వారికి సర్దిచెప్పి పంపించినారు. దీనికి సంబంధించి పోలీసులు విచారణ చేస్తున్నారు.

# తల్లిపాలు అమృతం కంటే విలువైనవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'తల్లిపాల వారోత్సవాలు' కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, ఆసుపత్రి మెడిక ల్ సూపరింటెండెంట్ డా. నరేందర్ తో కలిసి తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ప్రారంభించారు. ఈసంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళా వతి బాయి మాట్లాడుతూ 'తల్లిపాలు అమృతం కంటే విలువైనవని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన బిడ్డకు జీవితకాలపు రోగ నిరోధక శక్తి వస్తుందని, తద్వారా చిన్న పిల్లలకు న్యూమోనియ, డీ హైడ్రేషన్ డయేరియ మొదలైన వ్యాధులు రావని, తల్లికి కూడా అనేక ప్రయోజనాలు వుంటాయని, ముఖ్యంగా, తల్లికి ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం సాధారణ స్థితికి చేరుకోవడం, తల్లికి, బిడ్డకు మధ్య బంధం బలపడడం, తల్లీ, పిల్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి చాలా మంచిదని, తల్లిపాలు బిడ్డకు రోగనిరోధక శక్తితో పాటు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తా యని, వ్యాధులను నివారించడంలో సహాయపడతాయని, తల్లికి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తగ్గుతుందని, పాలు ఇచ్చేటప్పుడు తల్లిలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదల అవుతుందని, ఇది తల్లి మనస్సును ప్రశాంతంగా వుంచుతుందని, ఈ వారం రోజులు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మెడికల్, నాన్ మెడికల్ స్టాఫ్ శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిం చాలని, మొదటిసారి కాన్పు జరిగిన వారికి పాలు పట్టే నైపుణ్యాన్ని నేర్పించాలని, తల్లిపాలే పిల్లలకు మొదటి వ్యాక్సిన్ అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.నరహరి, డిప్యూటీ సూపరింటెండెట్ డా.బి.కిరణ్ కుమార్, పిల్లల డాక్టర్లు డా.బాబు రత్నాకర్, డా.పవన్ కుమార్, డి.పి.హెచ్.ఎన్.ఓ శేషు పద్మ, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ రఘురా మ్, మెడికల్, నాన్ మెడికల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినిలు, ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు. చివరగా ర్యాలీలో తల్లిపాల విశిష్టత గురించి నినాదాలు చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫ్రైడే డ్రైడే ను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూ ని నివారిద్దాం
- పాత వస్తువులు, కూలర్స్,పూల కుండీలలో నీరు నిల్వ ఉంచరాదు
- ఖమ్మం నగరం 3వ డివిజన్ లోని రెయిన్ బో నగర్ నందు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రైయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రే మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు.డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు,మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు.ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు,కుండలు, పాతటైర్లు, సీసాలు,నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్,కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి,ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని,నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని,అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని,సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్య అధ్యక్షతన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్,హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక,వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ కీలక సూచనలు చేశారు.వార్డ్ ఆఫీసర్లు శానిటేషన్ పై సర్ప్రైజ్ విజిట్లు నిర్వహించాలి.ప్రతి సోమవారం కేటాయించిన డివిజనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలి. తమ డివిజన్లో తిరిగే మున్సిపల్ వాహనాలకు డీజిల్ కూపన్ల జారీ బాధ్యత వార్డ్ ఆఫీసర్ సేస్వయంగా ఇవ్వాలని ఆదేశించారు.ఉత్తమ పనితీరు కనబర్చిన వార్డ్ ఆఫీసర్ కు బెస్ట్ వార్డ్ ఆఫీసర్ అవార్డు ప్రదానం చేయబడుతుంది. డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో క్రిమి నాశక మందు పిచికారి నిర్వహించాలి.డోర్ టు డోర్ చెత్త సేకరణ నిరంతరంగా నిర్వహించాలి.ప్రతి వార్డ్ ఆఫీసర్ తమ డివిజన్ కు సంబంధించి డివిజన్ ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.వర్కర్ల హాజరు, వాహనాల వినియోగం,నిత్య నిర్వహణపై పూర్తి సమాచారం సేకరించి సమర్థవంతంగా పనులు చేయాలని కమిషనర్ ఆదేశించారు.స్వచ్ఛత,పారిశుద్ధ్య ప్రజలతో నేరుగా కమ్యూనికేషన్,ప్రభావవంతమైన పర్యవేక్షణ వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టిసారించారు.

## సమిష్టిగా మహిళాభివృద్ధికి కృషి చేద్దాం- ఏపీఎం



**కారేపల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లును మండల ఐకేపీ సిబ్బంది, మహిళ సంఘాలు శుక్రవారం ఘనంగా సన్మానించాయి. ఇప్పటి వరకు మండలానికి ఇంచార్జీ ఏపీఎంగా పని చేసిన పిడమర్తి వెంకటేశ్వర్లు ను రెగ్యూలర్ ఏపీఎంగా ఉత్తర్వులు రావటంతో ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తుందన్నారు. దానిని సద్వినియోగ చేసుకోవటం ద్వారా మహిళాభివృద్ధికి సమిష్టిగా పని చేద్దామన్నారు. తనపై మహిళా సంఘాలు, ఐకేపీ సిబ్బంది ఉంచిన అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు బి.చైతన్య, తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా, సొందు, గ్రామదీపికలు కుర్ర శ్రీను, భూక్యా రాంబాబు, మాలోత్ బాలు, నూకల సతీష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- లే-ఔట్ లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి
- మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పా టు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటై నింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ,భూ నిర్వాసితు లకు ఇచ్చే లే –ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీ క్షించా రు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికా రులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మా ట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్,అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం,ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు.రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ ,విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు.రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూ ములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు.హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలి పారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి,అధికారులు, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ ఖమ్మం పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు వడ్డెమం విజయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖంఫాం హౌస్ లో కొడుకు,అల్లుడు తో కేసీఆర్ మం త్రాంగంనీళ్ల దోపిడీ ఆంధ్ర దోపిడీపేరుతో ప్రాంతీయ విభేదాలకు పన్నాగం కేసీఆర్ బాషలో చెప్పాలంటేమీది నోరా తాటి మట్టా అని కేసీఆర్ ఫక్తు డైలాగ్ ప్రకారంబేసిన్లు లేవు, భేషజాలు లేవు,కత్తులు దూయడం కాదు కరచాలనం చేయాలి.ప్రతి ఏటా మూడు వేల టీ ఎం సీ లు గోదావరి జలాలు సముద్రం లో వృథాగా పోతున్నాయి.రాయలసీమను రత్నాల సీమ చేస్తానన్న కేసీఆర్ ముందు మీరేగా జగన్ సర్కారులో ప్రకటించినది.ఇప్పుడెందుకు మాట మార్చారు,ఆరోజు ఒప్పు యింది ఈరోజు తప్పయిందా నీ భాష ప్రకారం నీది నోరా తాటి మట్టా లేక మోరీనా అవినీతి కవల పిల్లల మాదిరి నీ మిత్రుడు జగన్ అధికారంలో ఉంటే రాయల సీమ రత్నాల సీమ చేస్తానంటావు,చంద్రబాబు అధికారంలో ఉంటే మాట మార్చడం చూస్తేఇదేనా కేసీఆర్ మీరు కోరుకున్న దేశ రాజకీయాల్లో గుణాత్మక రాజకీయం అంటేరచ్చబండ మీద కూర్చున్న ముసలోడు కూడా మీది శిఖండి రాజకీయం అంటున్నారు,సీ.డబ్లు.సీ లెక్కల ప్రకారం ఏటా మూడు వేల టీఎంసీ లు గోదావరి జలాలు సముద్రం పాలవుతుంటే రాయల సీమ సాగు నీటి కష్టాలు తీరేలా చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై నీ అసూయ ఎందుకువ్యాఫ్ కోస్ సంస్థ రెండు కాదు నాలుగు వందల టీఎంసీ లు వినియోగించే అవకాశం ఉందని ఫీజు బిలిటీ రిపోర్ట్ 2018 లోనే ఇచ్చారు కదా ఆ విషయం మీకు తెలుసునీళ్ళు నిధులు ఉద్యోగాలు సీమాంధ్ర వాళ్లు దోచారంటే నమ్మి రెండు సార్లు అధికారం ఇస్తే తిప్పి పోతల కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ గుది బండగా మార్చావు.అన్న ఎన్టీఆర్ తెలుగు దేశంపార్టీ స్థాపించి తెలంగాణలో బడుగు బలహీనవర్గాలకు రాజకీయ చైతన్యం అవకాశాలు కల్పిస్తే చంద్రబాబు పాలనలో తెలంగాణ మౌలిక వసతులు కల్పనతో ప్రజా జీవనంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సైబరాబాద్ రూపకల్పన చేస్తే మీ పాలనలో కుటుంబ పాలనఅవినీతి, అరాచకం,రజాకార్ల మాదిరి దోపిడీ దౌర్జన్యం ఇక చాలు తెలుగుదేశంతో పెట్టుకుంటే ప్రజా కవి కాళోజీ చెప్పినట్లు ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఏమి చేయాలో మీకు తెలుసు కదానీళ్ల రాజకీయం చేయాలనుకుంటే పసుపు సైనికులు సునామీ లా నీ పార్టీని ముంచేస్తారుగుర్తుపెట్టుకో అని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ తుత్తర గాళ్లకు. నాడు తెలంగాణ తెలుగు దేశం పార్టీ.ఎమ్మెల్యేలను.అందరినీ చేర్చుకుని. టిడిఎల్పినే.విలీనం పేరుతో విచ్ఛిన్నం చేసినప్పుడు ఎటు పోయారు రా.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను. చేర్చుకుని దళిత నాయకుడు అయిన. మల్లు భట్టి విక్రమార్క కి.ప్రతిపక్ష నాయకుడు హోదా.లేకుండా చేసిన ప్పుడు. మీ నోళ్లు మూగ పోయినావ అలాగని ఇలా పార్టీ. మారిన.ప్రజా ప్రతినిధులను, సమర్థించడం మా ఉద్దేశం కాదు. ఖచ్చితంగా.వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలసిందే. అని ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు వడ్డెం విజయ్ అన్నారు.

## రాకేష్ కు నివాళులర్పించిన పోట్రు ప్రవీణ్




**తల్లాడ, ఆగస్ట్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడకు చెందిన గుండ్ల వెంకటేశ్వర్లు కుమారుడు రాకేష్‌గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు, పోట్రు లక్ష్మయ్య ట్రస్టు వ్యవస్థాపకులు పోట్రు ప్రవీణ్ శుక్రవారం రాకేష్ కుటుంబాన్ని సందర్శించి రాకేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్, శ్రీనివాస్ రెడ్డి,పోట్రు కిరణ్, గద్దె నరేష్ ఉన్నారు.

## బ్రీత్ హాస్పటల్ పై చట్టపరమైన చర్యలు,మూసివేత

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :**శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా.చందు నాయక్ మరియు సిబ్బంది మయూరి సెంటర్ లోని బ్రీత్ హాస్పటల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హాస్పటల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఆసుపత్రిని మూసివేశారు. 23.07.2025 నాడు కే.శ్రీదేవి, 34 సంవత్సరాలు, తల్లాడ వాస్తవ్యురాలు, ఖమ్మం మయూరి సెంటర్ లోని 'బ్రీత్ హాస్పటల్'లో అస్వస్థతతో చేరగా అక్కడి డాక్టర్,సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంధర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తీవ్రంగా మందలించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి.కళావతి బాయి సిబ్బంది ఆసుపత్రిలోని డాక్టర్, సిబ్బంది సేవల తీరులో నిర్లక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిని మూసివేశారు. అక్కడ వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు.

## నేటి సాగు న్యాయ సదస్సును విజయవంతం చేయండి

- ఏవో బట్టు అశోక్ కుమార్.



**కారేపల్లి, ఆగస్టు 1 ప్రజా జ్యోతి:** భూ భారతి చట్ట రూపకర్త భూమి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగే సాగు న్యాయ యాత్ర సదస్సు ను జయప్రదం చెయ్యండి అని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. రైతు హక్కుల కోసం చట్టాలను రైతులకు చుట్టంగా చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూభారతి చట్ట రూపకర్త భూమి సునీల్ కుమార్ నేతృత్వంలో, లీప్ సంస్థ ఆధ్వర్యంలో జరిగే సాగున్యాయ యాత్ర సదస్సు శనివారం సింగరేణి మండలం,అప్పాయిగూడెం రైతు వేదిక వద్ద ఉదయం 10:30 గంటలకు, మధ్యాహ్నం 12:00 గంటలకు MRO ఆఫీస్ కారేపల్లి లో జరుగును. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా భూమి సునీల్ కుమార్ భూభారతి చట్టం రూపకర్త, వ్యవసాయ కమిషన్ సభ్యులురాంరెడ్డి గోపాల్ రెడ్డివ్యవసాయ కమిషన్ సభ్యులుపాల్గొని రైతు సోదరులకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు తెలుపుతారు. మండలంలోని రైతు సోదరులు, ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## గౌర్రాజు కృష్ణ ప్రసాద్ కు నివాళులర్పించిన వాసిరెడ్డి రామనాథం



**బోనకల్, ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గౌర్రాజు కృష్ణ ప్రసాద్ (59) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కు మారులు వున్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కృష్ణ ప్రసాద్ భౌతికకయాన్ని సందర్శించి భౌతికయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె ఖాసీం సాహెబ్, ఎస్సీ సెల్ నాయకులు కన్నెపొగ్ రవీంద్ర, కన్నీపోగు బాబురావు, గౌర్రాజు పెద్ద చంద్రయ్య, చిన్న చంద్రయ్య, గౌరాజ్జు నాగేశ్వరరావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ వ్యాపారులతో మాటామంతి... డాక్టర్ మట్టా

- ముస్లింలకు అండగా ఉంటాను... డాక్టర్ మట్టా.





**సత్తుపల్లి ఆగస్టు1(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పట్టణంలోని ఫుట్ పాత్ వ్యాపారాలు చేసుకుంటున్న వారి తోటి మాటామంతి తో పాటు,ప్రతి ఒక్కరిని పలకరించారు. వ్యాపారుల దగ్గరికెళ్ళి వ్యాపారం ఎలా సాగుతుంది ఎవరైనా వచ్చి మిమ్మల్ని డబ్బులు కోసం ఇబ్బంది పెడుతున్నారా, ఉచిత కరెంటు వస్తుందా, రూ..500 కి గ్యాస్ తీసుకుంటున్నారా అంటూ వారితో సరదాగా గడిపారు.ఏ ఇబ్బంది ఉన్న ఇంటికి రండి మీ ఇబ్బందులు అన్నిటిని తీరుస్తాను, ఎవరూ ఎటువంటి ఇబ్బంది పడవద్దు అని వారికి పూర్తి హామీ ఇచ్చి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి, ఎండ వేడిమి పట్ల జాగ్రత్తగా ఉండాలని పలు, సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా జవహర్ నగర్ రోడ్ లో గల ముస్లిం కబరిస్తాన్ గోడలు చిట్ట చివరి దశలో ఉండటంతో, వారందరూ స్థానిక శాసన సభ్యురాలు దృష్టికి తీసుకెళ్లి నారు. ఈ క్రమంలో కబరిస్తాను పరిశీలించి నారు. ముస్లింలకు ప్రార్ధనా సమయాల్లో డయాస్ కావాలని,కాంపౌండ్ వాల్ పూర్తిగా నిర్మించాలని, మంచినీరు కోసం బోరు కావాలని ఆయనకు విన్నవించారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ ముస్లిం కబరిస్తాన్ కు ఎస్టిమేషన్ వేసి, మున్సిపాలిటీ నుండి వారికి కావలసినవి చేపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని,ఎవరు ఎటువంటి ఇబ్బంది పడే పని లేదని అందరికీ అండగా మట్టా కుటుంబం ఉన్నదని అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్,రఫీ, యూనిస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యా..! కార్యదర్శి గారు ఎక్కడ ఉంటున్నారు.?

- ఇంతకీ తమరు విధులకు ఎప్పుడొస్తారో తెలీదు ఎప్పుడు వెళ్తారో కూడా తెలియని దుస్థితి
- గ్రామంలో రాత్రిళ్ళు దోమలతో అల్లాడుతున్న ప్రజలు..
- దోమల నివారణకు చర్యలు శూన్యం... విచ్చలవిడిగా దోమలు
- గ్రామంలో సమస్యలు తమరికి పట్టవా?
- ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



**బోనకల్,ఆగస్టు 01,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలోనీ పొద్దు గూకితే చాలు విపరీతంగా గ్రామంలో ఇళ్ళల్లో దోమలు సంచరిస్తున్నాయని దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎన్నో సార్లుకు గ్రామ కార్యదర్శికి సమస్యను పరిష్కరించాలని కోరినా కూడా ఫలితం లేకపోయింది.గురువారం సాయంత్రం ఏడు గంటల నుండి గ్రామంలో కరెంటు లేక చిన్నపిల్లలు,వృద్ధులు గ్రామ ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారని,ఓ వైపు కరెంటు మరో వైపు దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని పంచాయతీ కార్యదర్శ దృష్టికి తీసుకువెళ్లేందుకు గ్రామస్థులు యనమద్ది వెంకటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేస్తే నాలుగు సార్లైనా కనీసం ఫోన్ లో కూడా స్పందించలేదని వాపో యారు,మరుసటి రోజు పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ నా డ్యూటీ సాయం త్రం 6 గంటల వరకే ఆ తర్వాత నాకు సంబంధం లేదని, నేను ఎవరు ఫోన్ ఎత్తి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని మాట్లాడుతున్నారని తెలిపారు,మండలానికి నాలుగు మైళ్ళ దూరంలో ఉన్న పెద్దబీరవల్లి గ్రామ కార్యదర్శి పనితీరుకు ప్రజలు విసుగెత్తిపోతున్నారు.ఇక్కడ పని చేస్తున్న కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఒకవేళ వారిని ఫోన్ ద్వారా సంప్రదించాలన్న ఫోన్లో కూడా అందుబాటులోకి రావడం లేదని సదర్ పంచాయతీ కార్యదర్శి పై మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

## అరుదైన లక్షణాలతో పుట్టిన గొర్రె పిల్ల

- రెండు తలలతో జన్మించిన గొర్రె పిల్ల





**బోనకల్,ఆగస్టు 01, (ప్రజాజ్యోతి):** అప్పుడప్పుడు కొన్ని ఆసాధారణ సంఘ టనలు మనల్ని అబ్బురపరుస్తుంటాయి.బ్రహ్మం గారి కాలజ్ఞానం నిజంగానే జరగుతుందేమోనని అనిపించేలా చేస్తాయి. సాధారణంగా జంతువులకు ఒక తల,నాలుగు కాళ్లు ఉండటం చూస్తుంటాం. కానీ ఈ గొర్రెపిల్ల మాత్రం రెండు తలలతో జన్మించింది.ఈ వింత ఘటన మండల పరిధిలో రాయన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని రాయ న్నపేట గ్రామానికి చెందిన రామడుగు నాగేంద్రబాబు గొర్రెలను పెంచు కుంటూ జీవనం సాగిస్తున్నాడు.శుక్రవారం రోజు మందలోని ఓ గొర్రె రెండు తలలతో ఉన్న ఓగొర్రే పిల్లకు జన్మనిచ్చింది,అరుదైన లక్షణాలతో పుట్టిన గొర్రె పిల్లను చూడటానికి స్థానికులు ఆసక్తి కనబరుస్తున్నారు.ఇంతకు ముందె ప్పుడూ ఇలాంటి మేక గొర్రె పిల్ల పుట్టలేదని,ఇదే మొదటిసారని నాగేంద్రబాబు పేర్కొన్నారు.ప్రస్తుతం గొర్రె పిల్ల ఆరోగ్యంగా ఉందని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సొసైటి చైర్మన్ మైనేని నారాయణ

- పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామక్రిష్ణ



**బోనకల్,జూలై30,(ప్రజా జ్యోతి) :**మండల పరిధిలోని రావినూతల గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు షేక్ అబ్బాస్ అలీ దంపతుల ఇంటికి శుక్రవారం సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ,మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొం డ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి, కొబ్బరి కాయ కొట్టి శంకు స్థాపన చేశారు,పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందిస్తారని తెలిపారు,మొదటి దశలో ఇంటిని నిర్మించే లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని సూచించారు, పేదలకు కాంగ్రెస్ పార్టీ అం డగా ఉంటుందన్నారు,ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బంధం సైదులు,సిపిఎం పార్టీ నాయకులు గోపి డాక్టర్,చేబ్రోలు మల్లికార్జునరావు,ఖమ్మం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ,ఎస్ కే బాబా, ఎస్.కె నాగుల్ మీరా,ఎస్ కే జానీ,ఎస్.కె అబ్బాస్ అలీ, ఆరోన్,ఎస్కే షరీఫ్,ఎస్.కె వహీదా ఉన్నారు.